'నమస్తే తెలంగాణ- తెలంగాణ టుడే'

దసరా బొనాంజాతో పండుగ ఆనందం

ఫ్రీడమ్ హౌస్‌లో ఏడో రోజు లక్కీ డ్రా.. పండుగ షాపింగ్ చేసిన ఐదుగురికి బహుమతులు

దసరా షాపింగ్ బొనాంజా 7వ లక్కీ డ్రాను సోమవారం బంజారాహిల్స్‌లోని ఫ్రీడం ఆయిల్ హెడ్ ఆఫీస్‌లో తీస్తున్న ఫ్రీడం ఆయిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (సేల్స్ అండ్ మార్కెటింగ్), పి.చంద్రశేఖర్‌రెడ్డి, గీతా అడ్వర్‌టైజ్‌మెంట్స్ అధినేత వి.రామకృష్ణ, నమస్తే తెలంగాణ అడ్వర్‌టైజ్‌మెంట్ డీజీఎం విజయ్ కులకర్ణి, మేనేజర్ శ్యాంసుందర్‌రెడ్డి

బంజారాహిల్స్, అక్టోబర్ 16 : దసరా అంటేనే షాపింగ్‌కు మారుపేరు. దసరా షాపింగ్‌కు వచ్చే వినియోగదారులకు కళ్లు చెదిరే డిస్కౌంట్లకు తోడుగా ' నమస్తే తెలంగాణ- తెలంగాణ టుడే దసరా బొనాంజా' పేరుతో నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా ఏడో రోజు లక్కీ డ్రాను సోమవారం సాయంత్రం బంజారాహిల్స్ రోడ్ నం. 5లోని ఫ్రీడమ్ హౌజ్‌లో ఉత్సాహంగా నిర్వహించారు. కస్టమర్లు, స్పాన్సర్ల సమక్షంలో ఫ్రీడమ్ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (సేల్స్ అండ్ మార్కెటింగ్) పి.చంద్రశేఖర్‌రెడ్డి, నమస్తే తెలంగాణ అడ్వర్‌టైజ్‌మెంట్ విభాగం డీజీఎం విజయ్ కులకర్ణి, మేనేజర్ శ్యాంసుందర్‌రెడ్డి, గీతా అడ్వర్‌టైజ్‌మెంట్స్ అధినేత వి.రామకృష్ణ చేతుల మీదుగా లక్కీ విజేతలుగా ఐదుగుర్ని ఎంపిక చేశారు. మొదటి బహుమతిగా 32 ఇంచుల టీవీని కేఫ్ నిలోఫర్‌లో బిస్కెట్స్, కేక్స్ కొనుగోలు చేసిన విహాన్ (టో.నం. 31036) గెల్చుకున్నారు. రెండో బహుమతిగా చెన్నై షాపింగ్ మాల్‌లో షాపింగ్ చేసిన విజయలక్ష్మి (టో. నం. 35122) మొబైల్ ఫోన్‌ను గెలుపొందారు. మూడో బహుమతిగా చర్మాస్ ఎక్స్‌టెన్షన్‌లో షాపింగ్ చేసిన పి.సుధాకర్(టో.నం.46352) మైక్రో ఓవెన్ గెలుచుకున్నారు. వీరితో పాటు చర్మాస్ ఎక్స్‌టెన్షన్‌లో షాపింగ్ చేసిన మాల గౌరమ్మ (టో.నం.23037), సీఎంఆర్ షాపింగ్ మాల్ చింతల్‌లో షాపింగ్ చేసిన జె.వెంకటేశ్వరరావు (టో.నం. 57133) గిఫ్టు వోచర్లను సొంతం చేసుకున్నారు.

మా బాబును తీసుకుని నిలోఫర్‌కు వెళ్తే..

ఐదేళ్ల మా కొడుకు విహాన్‌ను తీసుకుని మూడు రోజుల కిందట బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని కేఫ్ నిలోఫర్‌కు వెళ్లాము. అక్కడ బిస్కెట్స్, కేక్ కొనుక్కొని వచ్చాం. అక్కడ నమస్తే తెలంగాణ- తెలంగాణ టూడే బంపర్ బొనాంజా కూపన్లు ఇచ్చారు. సరదాగా మా బాబు పేరు రాసి వచ్చాం. ఇలాంటివి సాధారణమే అనుకున్నాను. కానీ, ఊహించని విధంగా ఎల్ఈడీ టీవీ బహుమతిగా వచ్చిందని నమస్తే తెలంగాణ ప్రతినిధి చెప్పడంతో ఎంతో సంతోషం వేసింది. లక్కీ డ్రాలో ఇంత పెద్ద బహుమతి రావడం ఇదే మొదటిసారి. అందుకే పట్టలేని ఆనందంగా ఉంది. నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే వారికి కృతజ్ఞతలు.

–మమత, లక్కీ డ్రా విజేత విహాన్ తల్లి, ఎన్‌బీటీనగర్, బంజారాహిల్స్

'నమస్తే తెలంగాణ- తెలంగాణ టుడే దసరా బొనాంజా'లో భాగంగా ఈ నెల 11న అమీర్‌పేట చందనా బ్రదర్స్‌లో షాపింగ్ చేసిన వెంకటేశ్ 32 ఇంచుల టీవీని గెలుచుకున్నారు. ఈ మేరకు సోమవారం నమస్తే తెలంగాణ ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తి, అడ్వర్‌టైజ్‌మెంట్స్ జీఎం సురేందర్ రావు, ఆపరేషన్స్ సీజీఎం శ్రీనివాస్, ఏజీఎం రాములు నుంచి ఈ బహుమతిని అందుకున్నారు.

పదేళ్లుగా భాగస్వాములుగా ఉంటున్నాం..

నమస్తే తెలంగాణ- తెలంగాణ టుడే దసరా బొనాంజా వేడుకల్లో గత పదేళ్లుగా టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నాం. దసరా పండుగ అంటేనే అందరికీ ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. ఈ పండుగ సీజనల్‌లో షాపింగ్‌కు వెళ్లేవారికి బహుమతులు ఇవ్వడం రెట్టింపు ఆనందాన్ని ఇస్తుంది. నమస్తే తెలంగాణ- తెలంగాణ టుడే ఆధ్వర్యంలో దసరా బొనాంజా నిర్వహిస్తుండటం అభినందనీయం. కస్టమర్లతో మరింత అనుబంధం పెరిగేలా ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయి. రిఫైండ్ ఆయిల్ అంటే ఫ్రీడమ్.. అనేలా కస్టమర్లు మాకు గుర్తింపు ఇచ్చారు. సన్ ఫ్లవర్ ఆయిల్‌తో పాటు రైస్ బ్రాండ్ ఆయిల్, మస్టర్డ్ ఆయిల్‌తో పాటు ఇతర వేరియంట్ల ఆయిల్‌ను అందజేస్తుంటాం. కస్టమర్లకు నాణ్యమైన ఆయిల్‌ను అందిస్తుండటంతో మార్కెట్ లీడర్స్‌గా ఉన్నాం. బహుమతులు పొందిన వారికి శుభాకాంక్షలు.

– పి.చంద్రశేఖర్‌రెడ్డి, ఫ్రీడమ్ ఆయిల్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (సేల్స్ అండ్ మార్కెటింగ్)

మరే మీడియా సంస్థ ఇలాంటి బొనాంజా నిర్వహించడం లేదు

ప్రజలంతా ఉత్సాహంగా జరుపుకొనే దసరా పండుగను మరింత ఆకర్షణీయంగా మారుస్తూ నమస్తే తెలంగాణ- తెలంగాణ టుడే ఆధ్వర్యంలో దసరా బొనాంజా నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లో మరే ఇతర మీడియా సంస్థ ప్రస్తుతం ఇలాంటి లక్కీ డ్రాను నిర్వహించడం లేదు. ఇలాంటి డ్రాల ద్వారా కస్టమర్లకు ఊహించని ఆనందాన్ని పంచిపెట్టే అవకాశం ఏర్పడింది. ఇటువంటి ప్రోత్సాహకాలు కొనుగోలుదారుల్లో మరింత ఉత్సాహాన్ని ఇస్తుంది. అమ్మకందారులకు కూడా ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుంది.

– వి.రామకృష్ణ, గీతా అడ్వర్‌టైజ్‌మెంట్ అధినేత

శ్రీ గాయత్రీ దేవి అవతారంలో..

జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి

బంజారాహిల్స్, అక్టోబర్ 16: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా జూబ్లీహిల్స్ శ్రీ పెద్దమ్మతల్లి సోమవారం శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు నగరంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన, విశేష అభిషేకాలు నిర్వహించారు.

రామకృష్ణాపురంలోని ప్రత్యంగిరా దేవాలయంలో గాయత్రీ అలంకరణలో అమ్మవారు

సీఎం కేసీఆర్ బహిరంగ సభకు ఏర్పాట్లు

70 వేలకు పైగా జనసమీకరణ ● సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, అక్టోబర్16 (నమస్తే తెలంగాణ): మేడ్చల్‌లో ఈ నెల 18న నిర్వహించే ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. గుండ్లపోచంపల్లి సమీపంలో 50 ఎకరాల విస్తీర్ణంలో బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. ఈ సభకు మేడ్చల్ నియోజకవర్గం నుంచి 70 వేల పైచిలుకు జనసమీకరణ చేసేలా మంత్రి మల్లారెడ్డి ప్రణాళిక చేశారు. బహిరంగ సభ స్థలి వద్ద వేదికను సిద్ధం చేస్తున్నారు. మైదానాన్ని చదను చేసి బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను కల్పించేలా చూస్తున్నారు.

నియోజకవర్గం నుంచి భారీగా..

ముఖ్యమంత్రి బహిరంగ సభకు ప్రజలను భారీ సంఖ్యలో తరలించే విధంగా మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. మండలాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి జనసమీకరణపై ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేసేలా 70 వేల పైచిలుకు జనసమీకరణ చేస్తున్నారు.

మేడ్చల్‌లో సీఎం సభ వేదిక

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం: మంత్రి మల్లారెడ్డి

రానున్న శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే విజయమని మంత్రి మల్లారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సభ స్థలి ఏర్పాట్లను సోమవారం మంత్రి మల్లారెడ్డి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపొంది హ్యాట్రిక్ సాధిస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు డిపాజిట్లు గల్లంతు ఖావడం ఖాయమన్నారు. ఓట్ల కోసం వచ్చే బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను ప్రజలు తరిమి కొడతారన్నారు.

అట్టహాసంగా హైబిజ్ టీవీ హెల్త్ కేర్ అవార్డ్స్

మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో ఆదివారం సాయంత్రం హైబిజ్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ కేర్ అవార్డ్స్ 2023 కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత మాజీ క్రికెటర్ అర్షద్ అయూబ్, విశ్రాంత ఐఏఎస్ అధికారి, డాక్టర్ కె. రాజేశ్వరరావు, విశ్రాంత అడిషనల్ డీజీపీ డీటీ నాయక్, ప్రముఖ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్ కస్తూరి, మల్లారెడ్డి హెల్త్ సిటీ ఎండీ, డాక్టర్ సీహెచ్ ప్రీతిరెడ్డి, అపర్ణ కన్‌స్ట్రక్షన్ మార్కెటింగ్ బ్రాండ్ మేనేజర్ టి.వెంకట్ రవికుమార్, అపోలో హాస్పిటల్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ వై.సుబ్రహ్మణ్యన్ హాజరై.. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ కెటగిరీల్లో 45 లెజెండరీ డాక్టర్లు, 15 హాస్పిటల్స్‌తో పాటు 8 మంది వైద్య నిపుణులను సత్కరించారు. కాంటినెంటల్ హాస్పిటల్స్ సీఎండీ డాక్టర్ గురు ఎన్ రెడ్డికి లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలు హాస్పిటల్స్‌కు చెందిన వైద్య నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.

– మాదాపూర్, అక్టోబర్ 16